


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com
బుధవారం 14 జనవరి 2026
పేజీలు 8






పాలిటీ



కరెంట్ అఫైర్స్

APPSC,TGPSC
DSC,TET



జాగ్రఫీ



అమెరికా నిర్బంధంలో
నికోలస్ మదురో..

REASONING ★ ఎకానమి ★ GENERAL ESSAY

# రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇండియన్ హిస్టరీ ప్రశ్నలు

**నోటిఫికేషన్ కొరకు ఎదురుచూడడం ఒక ఎత్తు. పోటీ పరీక్షల ప్రిపరేషన్ మరో ఎత్తు. నోటిఫికేషన్ పరీక్షలకి చెందిన తేదీలను వెంటబెట్టుకొని వస్తుంది. ఆ తేదీల కన్నా కనీసం రెండు నెలల ముందు ప్రిపరేషన్ పూర్తి చేసి ఉండాలి. అంటే నోటిఫికేషన్ కొరకు ఎంత ఉత్సాహంతో ఎదురు చూస్తామో అదే ఉత్సాహం ప్రిపరేషన్‌లో పెట్టాలి. ఎందుకంటే ప్రశ్నాపత్రాలు ఆషామాషీగా ఉండడం లేదు. కఠినంగా ఉంటున్నాయి. ఎంత కఠినంగా అంటే మనం ఎంత భయంకరంగా ప్రిపేరయినప్పటికినీ, అక్కడ ప్రశ్నల్లో కనిపించే కొత్తదనం, మరియు మనం చదవని, విని ఉండని ప్రశ్నలు కనపడేటప్పటికి ఉక్కిరిబిక్కిరి అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.**

నోటిఫికేషన్‌ల కొరకు ఎదురు చూస్తూ కాలం గడపాలా? లేక గట్టిగా సబ్జెక్టు ప్రిపరేషన్ చేయాలా?! అని నన్ను అడిగితే ప్రిపరేషన్ గట్టిగా చేయాలంటాను. ప్రభుత్వాలు అనుకుంటే హఠాత్తుగా మనకు ఉద్యోగ ప్రకటనలు వచ్చేస్తాయి. కానీ వాటికి అనుగుణంగా మనం సన్నద్ధతతో ఉన్నామా? ఏమో! ఒకసారి చెక్ చేసుకోవాలి. నేను రీసెంట్‌గా రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భాగంగా ఇచ్చిన ఇండియన్ హిస్టరీ ప్రశ్నాపత్రంలోని మచ్చుకు కొన్ని ప్రశ్నలను మీముందు ఉంచుతాను. వీటిని బట్టి మీ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేయండి. గట్టి ప్రిపరేషన్‌లో మీరు ఏ రేంజ్‌లో ఉన్నారు?! తెలుసుకోండి.

1. Consider the following statements : According to Babur, Rhinoceros was found in abundant in which of the following territory?

A. Peshawar
B. Hashtghar (North of Kabul River)
C. The Salt Range Area
D. Bahraich (On the bank of the Saru)

Which of the territory given above is/are correct?

1) A and B    2) Only C
3) Only D    4) A,B,C,D
5) Question not attempted.

ప్రశ్న 1. లో బాబర్ ప్రకారం ఖడ్గమృగాలు (రైనోసార్స్) విరివిగా కనిపించే ప్రాంతాలేవి? దీనికి జవాబుగా పెషావర్, హస్తనుర్ (కాబూల్ నదికి ఉత్తరం), సాల్ట్ రేంజ్ ప్రాంతం, బహ్రెయిచ్ సరయు నదీతీరం అని ఆప్షన్స్ అడిగినారు.

ఇలాంటి ప్రశ్న అడుగుతారని మనం అస్సలు ఊహించగలమా? ఎన్ని పుస్తకాలు చదివినా, ఇలాంటి గమ్మత్తయిన ప్రశ్నలకు జవాబులు గుర్తించడం కష్టం. బాబర్ మొగల్ రాజ్య స్థాపకుడే కాకుండా మంచి రచయిత కూడా. తను భారత దేశంలోని భౌగోళిక టెరిటరి మరియు టెర్రైన్ గురించి, వాతావరణాల గురించి స్వీయ చరిత్ర రాసాడు. దానిపేరు తుజుకి–ఇ–బాబరి లేదా బాబర్ నామా. దీనిని బాబర్ తుర్కి భాషలో రాసాడు. మొగలుల తొలి చరిత్ర తెలియడానికి తుజుకి–ఇ–బాబరి చాలా ముఖ్యం. ఇందులో బాబర్ భారతదేశ అడవులు, పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, నదులు, చిత్తడినేలలు వానిలో నివసించే జంతుజాలం గురించి రాసాడు. అందులో భాగమే నది మరియు అరణ్యాలలో నివసించే ఖడ్గమృగాలు ఎక్కువగా కనబడే ప్రాంతం గురించి రాస్తూ బహ్రెయిచ్ అయిన సరయునది పరిసర ప్రాంతాలలో ఖడ్గమృగాలు ఎక్కువగా ఉన్నాయని, తాను చూసానని రాసాడు.




2. According to Lalit Vistar, from which of the following places did Gautam Budha acquire knowledge of craftmanship?

1) Vaishali    2) Sravasti
3) Kapilavastu    4) Varanasi
5) Question not attempted

ప్రశ్న 2 : ఈ ప్రశ్నలో లలిత విస్తరం ప్రకారం గౌతమ బుద్ధుడు హస్తకళల విద్యను తన యవ్వన ప్రాయంలో ఎక్కడ నేర్చుకున్నాడు? అని అడిగారు. జవాబు క్రింద ఆప్షన్స్‌గా, వైశాలి, శ్రావస్తి, కపిలవస్తు, వారణాశి అని అడిగారు. అయితే వైశాలి గణతంత్రం. బౌద్ధానికి సంబంధం ఉంది. కానీ జవాబు కాదు. ఇక శ్రావస్తిలో బుద్ధుడు పాళీ భాషలో బోధన చేసాడు. ఇది జవాబు కాదు. మూడోది కపిలవస్తు. ఇది బుద్ధుడి జన్మస్థలం. ఇది కూడా జవాబు కాదు. ఇక సరైన జవాబు వారణాశి. ప్రాచీన కాలం నుండే శిల్పాలు, హస్త కళలకు కేంద్రం వారణాసి. లలిత విస్తరం ప్రకారం గౌతముడు వారణాశిలో హస్తకళలు నేర్చుకున్నాడు. కనుక జవాబు వారణాసి. లలితవిస్తరం బుద్ధిజంలో ఎవరు రాశారో తెలియదు కాని ఇది మహాయాన బౌద్ధ గ్రంథం. దీని ప్రామాణికంగానే మహాయానం నడిచింది.

3. Which of the following Sultans first conducted an inquiry regarding the duration of Iqtas given to soldiers?

1) Iltutmish
2) Balban
3) Alauddin Khalji
4) Muhammad Bin Tughlaq
5) Question not attempted

ఇక ప్రశ్న నెం. 3ని చూస్తే సైనికులకు ఇచ్చే ఇక్తాల కాల వ్యవధిపై మొదటగా విచారణ జరిపిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు? ఆప్షన్స్ క్రింద ఇల్‌తుత్‌మిష్, బాల్బన్, అల్లా ఉద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బిన్ తుగ్లక్ అని అడిగినారు.

ఇక్కడ ఇక్తాలంటే భూములు. భూ ఆధారిత సైనిక రాష్ట్రాలు. వీటిని ఏర్పాటు చేసిందే ఇల్‌టుట్‌మిష్. కాగా ఇల్‌టుట్‌మిష్ ఇక్తాల కాల వ్యవధిపై విచారణ జరపలేదు. బాల్బన్ సైన్యంపై దృష్టి పెట్టాడు కానీ విచారణ చేయలేదు. అల్లాఉద్దీన్ ఖిల్జీ సైనికుల జీతాలు స్థిరం చేసాడు. జాగీరులు రద్దు చేసి జీతాలు ఇచ్చినాడు. అంతేకాని ఇక్తాలు కాలవ్యవధిపై విచారణ జరపలేదు. ఇక మహ్మద్ బిన్ తుగ్లక్ మొదటి సారిగా సైనికులిచ్చిన ఇక్తాలు తాత్కాలికమా? లేదా శాశ్వితమా మరియు వాటి కాలవ్యవధిపై ఆదాయంపై అధికారిక విచారణ చేపట్టారు.

4. In which text is the detailed description of Mughal Harem found?

1) Akbarnama
2) Humayunnama
3) Muntakhab-ut-Twarikh
4) Tabkat-i-Nasiri
5) Question not attempted

ఇక ప్రశ్న –4ని చూస్తే ఇంకా ఇంకా ఆలోచనాత్మక, ఆసక్తి కలిగిన ప్రశ్న ఇది. మొగలుల కాలంనాటి హరీమ్ గురించిన విచారణ ఏ గ్రంథంలో కనబడుతుంది? అని అడిగారు. అసలు మనం హరీం అంటే ఏమిటో తెలుసుకోవాల్సిన ఉంది. హరీం అంటే మొగలుల కాలం నాటి పాలకుల భార్యలు, మంత్రుల భార్యలు, వారి పరిచారికలు వారి అంతఃపుర వ్యవస్థ, అక్కడి రహస్య జీవితాలు, ఘోషా పద్ధతుల జీవితాలు మొత్తం మీద అక్కడి మహిళల జీవన స్థితిగతుల గురించి తెలియపరిచిన గ్రంథం ఏది? అని అడిగారు. దీనికి ఆప్షన్స్‌గా, అక్బర్ నామా, హుమాయున్ నామా, ముంతఖబ్–ఉత్–త్వరిఖ్, తబ్‌కత్–ఇ–నాజిరి అని అడిగారు.

ముందుగా ఈ నాలుగు పుస్తకాలను ఎవరె వరు రాసారో చూద్దాము. అక్బర్‌నామా అబుల్ ఫజల్, హుమాయున్ నామా గుల్‌బదన్ బేగం, ముంతఖబ్ ఉత్ త్వరిఖ్ బదాయూని, తబ్‌కత్–ఇ–నాజిరి–మిన్‌హాజ్ ఉస్ సిరాజ్. వీనిలో మొగలుల హరీం జీవితం గురించి ప్రస్తావించినటువంటి గ్రంథం గుల్ బదన్ బేగం రాసిన హుమాయున్ నామా. ఈమె బాబర్ కుమార్తె. హుమాయున్ నామాలో ఈవిడ మొగల్ అంతఃపుర మహిళా జీవితాల గురించి వర్ణించింది. చూసారా! ఎంత డెప్త్ ప్రశ్న.

ప్రశ్న–5 గురించి చూద్దామా?

5. Consider the following statements and point out the incorrect statement :

1) Aibaq tribe, which in Turkish language means “Lord of the Moon”
2) Qutab-ud-din-Aibaq was married to the daughter of Tajuddin Yildoz.
3) Qutab-ud-din-Aibaq married his daughter to Iltutmish.
4) Qutab-ud-din-Aibaq gave his daughter in marriage to Nasiruddin Qabacha.
5) Question not attempted.

**క్రింది ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఎన్ని సరైనవి?**

ఒకటి ఐబక్ అనే పదం టర్కిష్ భాషలో లార్డ్ ఆఫ్ ది మూన్‌గా చెప్పబడింది.

రెండోది కుతుబుద్దీన్ ఐబక్ తన కుమార్తెను తాజుద్దీన్ యిల్దోజ్‌కు ఇచ్చాడు.

మూడోది కుతుబుద్దీన్ ఐబక్ తన బిడ్డను ఇల్‌టుట్‌మిష్‌కిచ్చాడు.

నాలుగవది, కుతుబుద్దీన్ ఐబక్ తన కుమార్తెను నసిరుద్దీన్ కబాచాకిచ్చి వివాహం జరిపించాడు.

పై వానిలో మొదటిది, మూడోది వ్యాఖ్యానాలు నిజమైనవి. మిగిలిన రెండు తప్పుగా చెప్పబడినాయి. ఇలాంటి ప్రశ్నకు జవాబులు గుర్తించాలంటే సబ్జెక్టుని తరువుగా చదివి ఉండాలి. లేదా విని ఉండాలి.

ఈ ప్రశ్నలు సాక్షాత్తు 10-12-2025న అసిస్టెంట్ ప్రొఫెసర్, కాలేజ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఎగ్జాం 2025న రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అడిగింది. మొత్తం ఏన్షియంట్, మిడివల్ ఇండియన్ హిస్టరీ కింద అడిగిన హిస్టరీ పేపర్ వన్‌లోని ప్రశ్నలివి. మరి మీ ప్రిపరేషన్ ఏ రేంజ్‌లో ఉందో, మీ స్టేటస్ ఏమిటో ఒకసారి చెక్ చేసుకోండి.

మన ఎపిపిఎస్సి టిజిపిఎస్సిలు కూడా ఇలాంటి ప్రశ్నలు రానున్న ఎగ్జామ్స్‌లో అడిగితే.... ఒకవేళ అడిగితే....?



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ఇండియన్ నేవీలో ఉద్యోగాలు..**

ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ) షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఆఫీసర్– జనవరి 2027 కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఇండియన్ నేవీ ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సుల్లో ప్రవేశాలు 2027 జనవరి నుంచి ప్రారంభం అవుతాయి. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 260 ఎస్ఎస్‌సీ ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 24, 2026వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో బీఎస్సీ, బీకాం, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, పీజీ డిప్లొమా లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక, వైద్య ప్రమాణాలు, వయోపరిమితి కలిగి ఉండాలి. విద్యార్హత మార్కులు, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు కేరళలోని ఎజిమలలో ఉన్న ఇండియన్ నావల్ అకాడమీ (ఐఎన్ఏ) శిక్షణ ఇస్తారు. ఈ పోస్టుల ప్రారంభ వేతనం నెలకు రూ.1,25,000 నుంచి ప్రారంభమవుతుంది.

**నేడే సివిల్ సర్వీసెస్ ఎగ్జాం నోటిఫికేషన్**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ 2026), నోటిఫికేషన్ జనవరి 14వ తేదీన విడుదలకానుంది. వివరాలు వచ్చే సంచికలో....



# ఇండియన్ పాలిటీ

## భారత రాష్ట్రపతి అధికారాలు - విధులు

**భారత రాష్ట్రపతి- అధికారాలు, విధులు**

(గత సంచిక తరువాయి...)

❍ CAG, UPSC, ఆర్థిక సంఘం తదితర నివేదికలను పార్లమెంట్ ముందు ఉంచుతాడు.

❍ అండమాన్-నికోబార్, లక్షద్వీప్, దాద్రా-నగర్ హవేలీ, దామన్-దయ్యు, లద్దాఖ్‌లకు నిబంధనలు రూపొందించగలడు. పుదుచ్చేరి అసెంబ్లీ రద్దు లేదా సస్పెండ్ అయినప్పుడు కూడా నియమాలు చేయగలడు.

**3. ఆర్థిక అధికారాలు** (Financial Powers)

❍ మనీ బిల్లులు రాష్ట్రపతి ముందస్తు అనుమతితోనే ప్రవేశపెట్టాలి.

❍ వార్షిక ఆర్థిక ప్రకటనను (కేంద్ర బడ్జెట్) పార్లమెంట్ ముందు ఉంచుతాడు.

❍ రాష్ట్రపతి సిఫార్సు లేకుండా గ్రాంట్ డిమాండ్ చేయరాదు.

❍ అనుకోని ఖర్చుల కోసం కాంటింజెన్సీ ఫండ్ నుండి ముందస్తు నిధులు మంజూరు చేయగలడు.

❍ ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాడు.

**4. న్యాయ అధికారాలు** (Judicial Powers)

❍ సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల ప్రధాన న్యాయ మూర్తులు, న్యాయమూర్తులను నియమిస్తాడు.

❍ న్యాయ లేదా వాస్తవ అంశాలపై సుప్రీంకోర్టు సలహా కోరగలడు (అది తప్పనిసరి కాదు).

❍ శిక్షలను క్షమించడం, తగ్గించడం, మార్పు చేయడం వంటి అధికారం కలదు.

1. కోర్ట్ మార్షల్ కేసుల్లో
2. కేంద్ర చట్టాలకు సంబంధించిన నేరాల్లో
3. మరణశిక్ష విధించిన కేసుల్లో

**5. దౌత్య అధికారాలు** (Diplomatic Powers)

❍ అంతర్జాతీయ ఒప్పందాలు రాష్ట్రపతి పేరుతో జరుగుతాయి (పార్లమెంట్ ఆమోదానికి లోబడి). భారతదేశాన్ని అంతర్జాతీయ వేదికల్లో ప్రతినిధ్యం వహిస్తాడు. రాయబారులను పంపి, స్వీకరిస్తాడు.

**6. సైనిక అధికారాలు** (Military Powers)

❍ రాష్ట్రపతి భారత సైన్యానికి సర్వోన్నత సేనాధిపతి.



సైన్యం, నౌకాదళం, వాయుసేన అధిపతులను నియమిస్తాడు. యుద్ధం ప్రకటించడం లేదా శాంతి కుదుర్చుకోవడం పార్లమెంట్ ఆమోదంతో జరుగుతుంది.

**7. అత్యవసర అధికారాలు** (Emergency Powers)

❍ రాష్ట్రపతి మూడు రకాల అత్యవసర పరిస్థితులను ప్రకటించగలడు:

1. జాతీయ అత్యవసర పరిస్థితి – ఆర్టికల్ 352
2. రాష్ట్రపతి పాలన – ఆర్టికల్ 356 , 365
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి – ఆర్టికల్ 360

**రాష్ట్రపతి యొక్క వీటో అధికారం**
(Veto Power of the President)

❍ పార్లమెంట్ ఆమోదించిన ఏ బిల్లు అయినా రాష్ట్రపతి ఆమోదం (అసెంట్) పొందినప్పుడే చట్టంగా మారుతుంది. అలాంటి బిల్లు రాష్ట్రపతికి ఆమోదం కోసం సమర్పించినప్పుడు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 ప్రకారం రాష్ట్రపతికి మూడు మార్గాలు ఉన్నాయి:

1. బిల్లుకు ఆమోదం ఇవ్వడం, లేదా
2. బిల్లుకు ఆమోదాన్ని నిరాకరించడం, లేదా
3.(మనీ బిల్ కాకపోతే) పునర్విచారణ కోసం బిల్లును పార్లమెంట్‌కు తిరిగి పంపడం.

❍ అయితే, పార్లమెంట్ ఆ బిల్లును సవరణలతో గానీ, సవరణలు లేకుండా గానీ మళ్లీ ఆమోదించి తిరిగి రాష్ట్రపతికి పంపితే, రాష్ట్రపతి తప్పనిసరిగా ఆ బిల్లుకు ఆమోదం ఇవ్వాలి. అందువల్ల, పార్లమెంట్ ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతికి వీటో అధికారం ఉందని అర్థం. అంటే, ఆయన బిల్లుకు ఆమోదం ఇవ్వకుండా నిలిపివేయగలడు. ఈ అధికారాన్ని రాష్ట్రపతికి ఇవ్వడంలో రెండు ముఖ్య ఉద్దేశాలు ఉన్నాయి:

(a) పార్లమెంట్ తొందరపాటు లేదా సరైన ఆలోచన లేకుండా చేసే చట్టాలను అడ్డుకోవడం

(b) రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు అమలులోకి రాకుండా నిరోధించడం.

**వీటో అధికారాల రకాలు**

❍ ఆధునిక దేశాలలో కార్యనిర్వాహక అధికారం కలిగిన వారికి ఉన్న వీటో అధికారాలను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు:

1. అబ్సల్యూట్ వీటో (Absolute Veto)

❍ శాసనసభ ఆమోదించిన బిల్లుకు పూర్తిగా ఆమోదం ఇవ్వకుండా తిరస్కరించడం.

2. క్వాలిఫైడ్ వీటో (Qualified Veto)

❍ శాసనసభ అధిక మెజారిటీతో మళ్లీ ఆమోదిస్తే అధిగమించగల వీటో.

3. సస్పెన్సివ్ వీటో (Suspensive Veto)

❍ సాధారణ మెజారిటీతో మళ్లీ ఆమోదిస్తే అధిగమించగల వీటో.

4. పాకెట్ వీటో (Pocket Veto)

❍ బిల్లుపై ఎటువంటి చర్య తీసుకోకుండా నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం.

ఈ నాలుగింటిలో భారత రాష్ట్రపతికి మూడు రకాల వీటోలు మాత్రమే ఉన్నాయి:

❍ అబ్సల్యూట్ వీటో
❍ సస్పెన్సివ్ వీటో
❍ పాకెట్ వీటో

❍భారత రాష్ట్రపతికి క్వాలిఫైడ్ వీటో లేదు. ఈ అధికారం అమెరికా అధ్యక్షుడికి మాత్రమే ఉంది.

**1. అబ్సల్యూట్ వీటో** (Absolute Veto)

❍ పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి పూర్తిగా ఆమోదం ఇవ్వకుండా తిరస్కరించే అధికారాన్నే అబ్సల్యూట్ వీటో అంటారు. అలా చేసినప్పుడు ఆ బిల్లు అక్కడితో ముగిసి చట్టంగా మారదు. సాధారణంగా ఈ వీటోను క్రింది రెండు సందర్భాల్లో వినియోగిస్తారు:

(a) ప్రైవేట్ మెంబర్ల బిల్లుల విషయంలో (అంటే మంత్రి కాని పార్లమెంట్ సభ్యులు ప్రవేశపెట్టిన బిల్లులు)

(b) క్యాబినెట్ రాజీనామా చేసిన తరువాత బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందినప్పటికీ, రాష్ట్రపతి ఆమోదానికి ముందే క్యాబినెట్ రాజీనామా చేసి, కొత్త క్యాబినెట్ ఆ బిల్లుకు ఆమోదం ఇవ్వవద్దని రాష్ట్రపతికి సలహా ఇస్తే.



**సత్య ఇర్గదిండ్ల**
**9177323403**

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**ప్రాక్టీస్ బిట్స్**

(గత సంచిక తరువాయి...)

**14. నియమిత ఆర్థిక వ్యవస్థ అనగా**
ఎ. దిగుమతులు మాత్రమే
బి. ఎగుమతులు మాత్రమే
సి. ద్రవ్య పంపిణీని అదుపులో ఉంచుట
డి. ఎగుమతులు, దిగుమతులు ఏమీ ఉండవు.


**15. స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతదేశం ఆర్థికంగా వెనుకబడి ఉండుటకు కారణం**
ఎ. రాజకీయ అంశాలు బి. ఆర్థిక అంశాలు
సి. సామాజిక అంశాల కారణం డి. పైవన్నీ

**16. ఒక కుటుంబ ఆదాయం పెరిగితే దాని వినియోగం**
ఎ. ఎక్కువగా పెరుగును
బి. ఆదాయం పెరిగినంతగా పెరుగును
సి. మారదు
డి. ఆదాయానికన్నా తక్కువగా పెరుగును

**17. ఒక వెనుకబడిన పేదదేశం**
ఎ. వ్యవసాయ అభివృద్ధి రేటు హెచ్చుగా ఉండుట
బి. మూలధనానికి గల సప్లయి, డిమాండ్ తక్కువగా ఉండుట
సి. జనాభా పరిమాణం తక్కువగా ఉండటం
డి. దేశానికి గల వైశాల్యం తక్కువగా ఉండటం.

**18. పారిశ్రామిక విప్లవం సంభవించిన దేశం ఏది?**
ఎ. అమెరికా బి. ఇంగ్లాండ్
సి. జపాన్ డి. రష్యా

**19. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ ఏ విధంగా జరిగింది?**
ఎ. మొదట 6 రెండవసారి 14 వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ జరిగింది.
బి. మొదట 14 రెండవసారి 6 వాణిజ్య బ్యాంకుల



జాతీయీకరణ జరిగింది.
సి. మొదట 8 రెండవసారి 12 వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ జరిగింది.
డి. మొదట 12 రెండవసారి 8 వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ జరిగింది.

**20. హరిత విప్లవం వలన చేకూరిన అంశం**
ఎ. వరి, గోధుమ ఉత్పత్తి పెరిగెను
బి. రసాయనిక వినియోగం తగ్గెను
సి. ద్రవ్యోల్బణం పెరిగెను డి. పైవన్నీ

**21. భారతదేశంలో ప్రధాన భూకమతాలు**
ఎ. సహకార కమతాలు
బి. కుటుంబ కమతాలు
సి. లాభసాటి కమతాలు
డి. ప్రాథమిక కమతాలు

**22. కనీస అవసరాల కార్యక్రమం క్రిందకు రాని అంశం**
ఎ. వయోజన విద్య బి. గ్రామీణ విద్యుదీకరణ
సి. మంచినీటి సరఫరా డి. నిరుద్యోగ భృతి

**23. భూమి అభివృద్ధి బ్యాంకు దీనిలో భాగం**
ఎ. పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు
బి. వాణిజ్య బ్యాంకులో
సి. సహకార పరపతి సంఘాలతో
డి. పైవన్నీ

**24. సోనా 358 అనునది**
ఎ. ఒక వాయిద్యము బి. ఆధునిక తుపాకి
సి. గోధుమ విత్తనం డి. యుద్ధ విమానం

**25. ఉపాంత కమతం అనగా**
1. ఒక హెక్టారు లోపు
2. రెండు హెక్టార్ల లోపు
3. ఐదు హెక్టార్ల లోపు
4. రెండున్నర ఎకరముల లోపు

ఎ. 1 మాత్రమే బి. 1 మరియు 2 మాత్రమే
సి. 4 మాత్రమే డి. 1 మరియు 4 మాత్రమే

**26. వీరు చేయు ఉత్పత్తిలో మార్కెట్ మిగులు ఉండదు**
ఎ. జమిందారులు బి. భూస్వాములు
సి. చిన్నరైతులు డి. మధ్యతరగతి రైతులు

**27. ఛాయిలా పడిన యూనిట్ అనగా**
1. కోలుకోలేని నష్టాలు ఉన్నది
2. దాని సామర్థ్యం కన్నా తక్కువ స్థాయిలో పనిచేయుట
3. తమ ఉత్పత్తులను, కొనుగోళ్ళను పెంచలేకపోవుట
4. ఉత్పత్తి, ఉత్పాదకత తక్కువగా ఉండటం

ఎ. 1 మరియు 2 మాత్రమే
బి. 2 మరియు 4 మాత్రమే
సి. 4 మాత్రమే
డి. 1,2,3,4

**28. వ్యవసాయ ఆధార పరిశ్రమలు ఎక్కువగా గల రాష్ట్రం ఏది?**
ఎ. గుజరాత్ బి. పంజాబ్
సి. కేరళ డి. పశ్చిమబెంగాల్

**జవాబులు :**

14)డి, 15)డి, 16)డి, 17)బి, 18)బి, 19)బి, 20)ఎ, 21)బి, 22)డి, 23)సి, 24)సి, 25)డి, 26)సి, 27)డి, 28)బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎవరు ఎంపిక య్యారు?**
1) వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
2) నారా చంద్రబాబు నాయుడు
3) రేవంత్ రెడ్డి
4) నరేంద్ర మోదీ
సమాధానం:2) నారా చంద్రబాబు నాయుడు

**2. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేయడానికి ప్రధాన కారణం ఏమిటి?**
1) గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన
2) వ్యాపార అనుకూల విధానాలు, పారిశ్రామిక సంస్కరణలు మరియు పెట్టుబడుల ఆకర్షణ
3) విద్య మరియు ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు
4) ఐటి ఎగుమతులను పెంచడం
సమాధానం: 2) వ్యాపార అనుకూల విధానాలు, పారిశ్రామిక సంస్కరణలు మరియు పెట్టుబడుల ఆకర్షణ

**3. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఎవరి చేతుల మీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అవార్డును అందుకోనున్నారు?**
1) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
2) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
3) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
4) టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా
సమాధానం: 2) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**4. ఈ అవార్డు విజేతను ఎంపిక చేసిన అత్యున్నత స్థాయి జ్యూరీకి ఏ సంస్థ సలహాదారుగా వ్యవహరించింది?**
1) కేపీఎంజీ (KPMG)
2) పిడబ్ల్యుసి (PWC)
3) డెలాయిట్ (Deloitte)
4) ఈవై (EY)
సమాధానం: 3) డెలాయిట్

**5. బెంగళూరులో కెంపెగౌడ విగ్రహం (స్టాట్యూ ఆఫ్ ప్రాస్పిరిటీ) శిల్పి ఎవరు?**
1) అరుణ్ యోగిరాజ్
2) రామ్ సుతార్
3) వినాయక్ పాండే
4) మన్మోహన్ మహాపాత్ర
సమాధానం: 2) రామ్ సుతార్

**6. ఏపీ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ ప్రకారం జిల్లా స్థాయి కేడర్‌లోకి వచ్చే పోస్టులు ఏవి?**
1) జూనియర్ అసిస్టెంట్ మరియు దిగువ పోస్టులు
2) డిప్యూటీ కలెక్టర్
3) గెజిటెడ్ అధికారులు
4) పోలీస్ కమిషనర్
సమాధానం: 1) జూనియర్ అసిస్టెంట్ మరియు దిగువ పోస్టులు

**7. జోర్డాన్ రాజు పేరు ఏమిటి?**
1) అబ్దుల్లా-2 బిన్ అల్ హుస్సేన్
2) మొహమ్మద్ బిన్ సల్మాన్
3) హైతమ్ బిన్ తారిఖ్
4) ఖాబూస్ బిన్ సైద్
సమాధానం:1) అబ్దుల్లా-2 బిన్ అల్ హుస్సేన్

**8. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఏ రోజున నిర్వహిస్తారు?**
1) డిసెంబర్ 10    2) డిసెంబర్ 15
3) డిసెంబర్ 18    4) డిసెంబర్ 20
సమాధానం: 3) డిసెంబర్ 18

**9. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ కొత్త ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?**
1) సుఖ్బల్ చంద్ జైన్    2) సలీం అహ్మద్
3) వాసుదేవ్ దేవ్నాని    4) శుభమ్ అవస్థీ





సమాధానం: 2) సలీం అహ్మద్

**10. భారత జాతీయ ఆరోగ్య విధానం 2017 ప్రకారం మాతృ మరణాల నిష్పత్తి లక్ష్యం ఎంత?**
1) 100 కంటే తక్కువ    2) 70 కంటే తక్కువ
3) 130 కంటే తక్కువ    4) 90 కంటే తక్కువ
సమాధానం: 1) 100 కంటే తక్కువ (ప్రతి 1,00,000 మందికి)

**11. 2018-20 కాలానికి భారతదేశ మాతృ మరణాల నిష్పత్తి (MMR) ఎంతకు తగ్గింది?**
1) 130    2) 110
3) 97    4) 89
సమాధానం: 3) 97

**12. INSV కౌండిన్య తన మొట్టమొదటి విదేశీ ప్రయాణాన్ని ఏ దేశానికి చేపట్టింది?**
1) ఉజ్బెకిస్తాన్    2) ఒమన్ (మస్కట్)
3) ఖతార్    4) నెదర్లాండ్స్
సమాధానం: 2) ఒమన్ (మస్కట్).

**13. భారతదేశంలో జాతీయ రైతు దినోత్సవం (Kisan Diwas) ఎప్పుడు జరుపుకుంటారు?**
1) డిసెంబర్ 23    2) డిసెంబర్ 24
3) డిసెంబర్ 25    4) డిసెంబర్ 22
సమాధానం: 1) డిసెంబర్ 23.

**14. జాతీయ రైతు దినోత్సవం ఎవరి జయంతి సందర్భంగా జరుపుకుంటారు?**
1) అటల్ బిహారీ వాజపేయి
2) నరేంద్ర మోదీ
3) చౌదరి చరణ్ సింగ్
4) దీనదయాళ్ ఉపాధ్యాయ
సమాధానం: 3) చౌదరి చరణ్ సింగ్.

**15. గతంలో ఈ బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్న వారిలో 2024 సంవత్సరానికి గానూ ఎవరు ఎంపికయ్యారు?**
1) ఎస్. జైశంకర్    2) అరుణ్ జైట్లీ
3) అశ్విని వైష్ణవ్
4) పీయూష్ గోయల్
సమాధానం: 3) అశ్విని వైష్ణవ్

**16. జాతీయ వినియోగదారుల దినోత్సవం (National Consumer Day) ఎప్పుడు జరుపుకుంటారు?**
1) డిసెంబర్ 23    2) డిసెంబర్ 24
3) డిసెంబర్ 25    4) జనవరి 24
సమాధానం: 2) డిసెంబర్ 24.

**17. ఇస్రో (ISRO) గగన్యాన్ మిషన్ కోసం పారాచూట్ పరీక్షలను ఎక్కడ నిర్వహించింది?**
1) విశాఖపట్నం    2) బెంగళూరు
3) చండీగఢ్    4) పోరుబందర్
సమాధానం: 3) చండీగఢ్

**18. భారతదేశపు మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష యాత్ర (Gaganyaan) ఎప్పుడు జరగనుంది?**
1) 2025 చివరలో
2) 2026 మధ్యలో
3) 2027 మొదటి త్రైమాసికంలో
4) 2030లో
సమాధానం: 3) 2027 మొదటి త్రైమాసికంలో

**19. 2025 నాటికి భారతదేశం అదనంగా ఎంత పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని జోడించింది?**
1) 35 GW    2) 50 GW
3) 262 GW    4) 500 GW
సమాధానం: 2) 50 GW

**20. నాసా (NASA) యొక్క 15వ అడ్మినిస్ట్రేటర్గా ఎవరు నియమితులయ్యారు?**
1) సీన్ డఫీ
2) జారెడ్ ఐజాక్మాన్    3) వి. నారాయణన్
4) పరమేష్ శివమణి
సమాధానం: 2) జారెడ్ ఐజాక్మాన్

**21.ఇస్రో (ISRO) మరియు అమెరికా సంయుక్తంగా ప్రయోగిస్తున్న భారీ ఉపగ్రహం పేరు ఏమిటి?**
1) గగన్‌యాన్    2) నిసార్
3) బ్లూబర్డ్-6    4) కార్టోశాట్
సమాధానం: 3) బ్లూబర్డ్-6

**22. బ్లూబర్డ్-6 ఉపగ్రహం బరువు ఎంత?**
1) 4,500 కిలోలు    2) 5,500 కిలోలు
3) 6,500 కిలోలు    4) 7,500 కిలోలు
సమాధానం: 3) 6,500 కిలోలు

**23. బ్లూబర్డ్-6 ను ఏ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపుతారు?**
1) PSLV    2) GSLV
3) LVM-3    4) SSLV
సమాధానం: 3) LVM-3

**24. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీ విజేత ఎవరు?**
1) హర్యానా    2) ముంబై
3) జార్ఖండ్    4) తమిళనాడు
సమాధానం: 3) జార్ఖండ్

**25. ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్లో 45 బంతుల్లోనే సెంచరీ చేసిన క్రికెటర్ ఎవరు?**
1) విరాట్ కోహ్లీ    2) ఇషాన్ కిషన్
3) రింకు సింగ్    4) అన్షుల్ రాయ్
సమాధానం: 2) ఇషాన్ కిషన్

**26. 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్ విజేతకు అందజేసే ప్రైజ్ మనీ ఎంత?**
1) రూ. 379 కోట్లు    2) రూ. 451 కోట్లు
3) రూ. 591 కోట్లు    4) రూ. 800 కోట్లు
సమాధానం: 2) రూ. 451 కోట్లు

**27. 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్ మొత్తం ప్రైజ్ మనీ ఎంతకు పెరిగింది**
1) రూ. 3971 కోట్లు
2) రూ. 5911 కోట్లు    3) రూ. 6000 కోట్లు
4) రూ. 4500 కోట్లు
సమాధానం: 2) రూ. 5911 కోట్లు

**28. WTA (ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్) ఈ ఏడాది ఉత్తమ ప్లేయర్‌గా ఎవరిని ఎంపిక చేసింది?**
1) ఇగా స్వియాటెక్
2) ఆర్యానా సబలెంకా
3) సెరెనా విలియమ్స్
4) కోకో గాఫ్
సమాధానం: 2) ఆర్యానా సబలెంకా

**29. WTA ఉత్తమ పునరాగమన ప్లేయర్ (Comeback Player) అవార్డు ఎవరికి దక్కింది?**
1) అమాండా అనిసిమోవా
2) ఆర్యానా సబలెంకా
3) ఏంజెలిక్ కెర్బర్
4) నయోమి ఒసాకా
సమాధానం: 1) అమాండా అనిసిమోవా

**30. రష్యా తయారుచేసిన బయో-డ్రోన్ పావురాల మెదడులో ఏమి అమర్చారు?**
1) సెన్సార్లు    2) చిప్స్
3) కెమెరాలు    4) బ్యాటరీలు
సమాధానం: 2) చిప్స్

**31. పాకిస్థాన్ భిక్షాగాళ్ల నెట్వర్క్‌ను అడ్డుకోవడానికి అజర్ బైజాన్ ఎంతమందిని డిపోర్ట్ చేసింది?**
1) 1,000 మంది    2) 2,500 మంది
3) 5,000 మంది
4) 6,000 మంది
సమాధానం: 2) 2,500 మంది



N.Jagadeesh
Content Writer
V. J. Study Circle

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# అమెరికా నిర్బంధంలో నికోలస్ మదురో..

## కరెంట్ అఫైర్స్

**వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మదురోను 2026 జనవరి 3 తెల్లవారుజామున అమెరికాకు చెందిన ప్రత్యేక దళాలు** (US Delta Force), (FBI) **మరియు డీఈఏ** (DEA) **సంయుక్తంగా మెరుపు దాడిని (ఆపరేషన్ అబ్జ ల్యూట్ రిజాల్వ్** (Operation Absolute Resolve) **అనే కోడ్ నేమ్‌తో) నిర్వహించి అరెస్టు చేశాయి. ఈసంఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.**

వెనిజులా రాజధాని కారకాస్ లోని 'ఫోర్ట్ టియూనా' అనే అత్యంత భద్రత కలిగిన సైనిక స్థావరంలో మదురో తన నివాసంలో ఉండగా అమెరికా సైన్యం దాడి చేసి 150 నిమిషాల్లో మదురో దంపతులను అదుపులోకి తీసుకుంది. మదురో దంపతులను అమెరికా యుద్ధ నౌక ఐవో జిమాలో (USS Iwo Jima) నౌకకు తరలించి విమానంలో అమెరికాకు తరలించారు. ఈ దాడిలో 40 మంది మరణించారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ప్రస్తుతం ఆయనను న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (MDC) జైలులో ఉంచారు. మదురోపై మాదక ద్రవ్యాల ట్రాఫికింగ్, నార్కో–టెర్రరిజం వంటి ఆరోపణలు ఉన్నాయి. జనవరి 5న న్యూయార్క్ ఫెడరల్ కోర్టులో కోర్టు విచారణ సందర్భంగా మదురో దంపతులు తాము నిర్దోషులమని విజ్ఞప్తి చేశారు. మదురో తాను ఇంకా వెనిజులా అధ్యక్షుడినని, తనను కిడ్నాప్ చేశారని అన్నారు. తదుపరి విచారణ మార్చి 17కు నిర్ణయించారు. మదురోపై నార్కో–టెర్రరిజం, కుట్ర, కొకైయిన్ దిగుమతి, ఆయుధాలు కలిగి ఉండటం వంటి నాలుగు ఆరోపణలు ఉన్నాయి. భార్య సిలియా ఫ్లోరెస్ మాదక వ్యాపారులతో సంబంధాలు ఉనట్లు ఆరోపణ చేయబడింది. ఈ కేసుల్లో జీవిత ఖైదు శిక్ష సాధ్యమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మదురో దంపతులు బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్నారు.వెనిజులాలో ఈ ఘటనలతో ఉద్రిక్తత పెరిగింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మదురోను 'విస్తృత క్రిమినల్ నెట్‌వర్క్ కింగ్‌పిన్' గా పిలిచారు.

వెనిజులా అధ్యక్షుడిగా ఉన్న నికోలస్ మదురో (Nicolás Maduro) కి సంబంధించిన రాజకీయ నేపథ్యం పరిశీలిద్దాం...

**రాజకీయ ప్రస్థానం**

మదురో తన వృత్తి జీవితాన్ని బస్సు డ్రైవర్‌గా ప్రారంభించారు. ఆ తర్వాత కార్మిక సంఘం నాయకుడిగా ఎదిగి రాజకీయాల్లోకి ప్రవేశించారు.

హ్యూగో చావెజ్ శిష్యుడిగా: వెనిజులా మాజీ అధ్యక్షుడు హ్యూగో చావెజ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. చావెజ్ ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా మరియు వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు.

అధ్యక్షుడిగా ఎంపిక: 2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత మదురో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి పదేళ్లకు పైగా అధికారంలో కొనసాగు తున్నారు.

ఆర్థిక సంక్షోభం: మదురో పాలనలో వెనిజులా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ద్రవ్యోల్బణం (Hyper inflation) భారీగా పెరగడం, నిత్యావసర వస్తువుల కొరత మరియు ప్రజలు దేశం విడిచి వలస వెళ్లడం వంటి సమస్యలు తలెత్తాయి.

అంతర్జాతీయ ఆంక్షలు: అమెరికా మరియు ఇతర పాశ్చాత్య దేశాలు మదురో ప్రభుత్వాన్ని అప్రజాస్వామిక మైనదిగా పరిగణిస్తూ వెనిజులాపై కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధించాయి.






వివాదాలు: ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని మరియు ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని ఇతనిపై తరచుగా విమర్శలు వచ్చాయి. అయితే, రష్యా, చైనా మరియు క్యూబా వంటి దేశాల మద్దతుతో ఆయన అధికారాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నారు.

ప్రస్తుత స్థితి (2024–25) ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా మదురో విజయం సాధించినట్లు ప్రకటించు కున్నారు, కానీ దీనిపై అంతర్జాతీయంగా మరియు స్వదేశంలో పెద్ద ఎత్తున నిరసనలు నెలకొన్నాయి.

**వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్**

వెనిజులా రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచిన డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించిన నేపథ్యంలో, ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. మదురో బందీగా ఉన్నప్పటికీ, ఆయనే దేశానికి ఏకైక అధ్యక్షుడని ఆమె ప్రకటించారు. మదురోను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

డెల్సీ రోడ్రిగ్జ్ 1969 మే 18న కారకాస్‌లో జన్మించారు. ఈమె తండ్రి జార్జ్ ఆంటోనియో రోడ్రిగ్జ్, 1970 లలో 'లిగా సోషలిస్ట్ పార్టీ' వ్యవస్థాపకుడు. ఈమె సోదరుడు జార్జ్ రోడ్రిగ్జ్ ప్రస్తుతం వెనిజులా నేషనల్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేస్తున్నారు. సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ వెనిజులా నుంచి న్యాయశాస్త్రం (Law) అభ్యసించారు. డెల్సీ రోడ్రిగ్జ్ గత రెండు దశాబ్దాలుగా వెనిజులా ప్రభుత్వంలో కీలక పదవులను నిర్వహించారు. 2014 నుంచి 2017 వరకు వెనిజులా తొలి మహిళా విదేశాంగ మంత్రిగా, 2018లో నికోలస్ మదురో ఈమెను దేశ ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈమె కమ్యూనికేషన్ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా మరియు చమురు శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. మదురో ప్రభుత్వానికి ఆమె చూపిస్తున్న అచంచల మద్దతు మరియు ఆమె పనితీరును చూసి మదురో ఆమెను 'టైగర్' అని పిలిచేవారు. వెనిజులా ఎదుర్కొంటున్న తీవ్ర ద్రవ్యోల్బణాన్ని (Hyperinflation) నియంత్రించేందుకు ఆమె కొన్ని సంప్రదాయ ఆర్థిక విధానాలను అమలు చేశారు. అలాగే అమెరికా ఆంక్షల మధ్య దేశ చమురు రంగాన్ని గాడిన పెట్టడానికి ప్రయత్నించారు.

తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎన్నికైన డెల్సీ రోడ్రిగ్జ్ భారతదేశంలోని పుట్టపర్తి సత్యసాయి బాబాకు పరమ భక్తురాలు. ఆమె గతంలో పలుమార్లు ప్రశాంతి నిలయాన్ని సందర్శించారు. దేశంలో నెలకొన్న అస్థిర పరిస్తితులను చక్కదిద్దటంతో పాటు, అమెరికాకు ఆగ్రహం కలిగించకుండా నేర్పుగా వ్యవహరించటం ఆమెముందున్న తక్షణ కర్తవ్యం.

**వెనిజులా వివరాలు**

| | |
|---|---|
| రాజధాని మరియు అతిపెద్ద నగరం | కారాకస్ |
| అధికార భాషలు | స్పానిష్ |
| గుర్తింపు పొందిన ప్రాంతీయ భాషలు | 26 భాషలు |
| జాతి సమూహాలు (2011) | 51.6% మోరెనో<br>43.6% శ్వేతజాతీయులు<br>3.6% నల్లజాతీయులు<br>1.2% ఇతరులు |
| మతం (2020) | 92.6% క్రైస్తవం<br>80.5% కాథలిక్కులు<br>11.2% ప్రొటెస్టెంట్లు<br>0.9% ఇతర క్రైస్తవులు<br>5.5% మతం లేదు<br>1.1% స్పిరిటిజం, బిరోంగో<br>0.8% ఇతరులు |
| అధ్యక్షుడు | డెల్సీ రోడ్రిగ్జ్ (తాత్కాలిక) |
| ఉపాధ్యక్షురాలు | డెల్సీ రోడ్రిగ్జ్ |
| శాసనసభ | జాతీయ అసెంబ్లీ |
| స్పెయిన్ నుండి స్వాతంత్ర్యం | 5 జూలై 1811 |
| కరెన్సీ | వెనిజులాన్ బోలివర్ (VED) (అధికారిక) |

**నికోలస్ మదురో - ప్రొఫైల్**

| | |
|---|---|
| పూర్తి పేరు | నికోలస్ మదురో మోరో |
| జన్మస్థలం | కారకాస్, వెనిజులా |
| పదవి | వెనిజులా అధ్యక్షుడు (2013 నుండి ప్రస్తుతం వరకు) |
| రాజకీయ పార్టీ | యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనిజులా |
| మునుపటి వృత్తి | బస్సు డ్రైవర్, కార్మిక సంఘం నాయకుడు |

**పనామా, ఇరాక్‌లపై దాడి**

వెనిజులాపై చర్యలో అమెరికా వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు దారితీసింది. గతంలో కూడ అమెరికా పనామా, ఇరాక్‌లపై ఈవిధంగానే దాడిచేయటం గమనార్హం.

**పనామాపై దాడి**

తమ దేశ పౌరులకు రక్షణ కల్పించే సాకుతో అమెరికా పనామాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మాన్యువెల్ నోరీగాను నిర్బంధించింది. 1989లో పనామా అధ్యక్షుడు నోరీగా అప్రజాస్వామిక విధానాలు అవలంబిస్తున్నారని, అవినీతికి పాల్పడుతూ మాదక ద్రవ్యాల వ్యాపారానికి ఊత మందిస్తున్నారని నాటి అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. నోరీగా సుదీర్ఘకాలం అమెరికా, ఫ్రాన్స్, పనామా జైళ్లలో మగ్గారు. 2017లో 83 ఏళ్ల వయసులో బ్రెయిన్ ట్యూమర్ కారణంగా మరణించారు.

**సద్దాంపై యుద్ధం**

ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుసేన్‌ను కూడా అమెరికన్ బలగాలు 2003 డిసెంబరు 13న నిర్బంధించాయి. ఇరాక్ వద్ద భారీ విధ్వంసానికి దారితీయగల ఆయుధాలు ఉన్నాయన్న సాకుతో అమెరికా ఇరాక్ దేశంపై దాడి చేసి సద్దాం ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. తన సొంత నేల అయిన తిక్రిత్‌లో ఒక సొరంగంలో దాగి ఉండగా అమెరికన్ సేనలు ఆయనను పట్టుకున్నాయి. అమెరికా పేర్కొన్న ఆయుధాలు ఇరాక్‌లో ఏనాడూ లభించలేదు. మానవాళికి వ్యతిరేకంగా నేరాలు చేశారంటూ సద్దాంపై అమెరికా అభియోగం మోపింది. దీనిపై విచారణ అనంతరం 2006 డిసెంబరు 30న సద్దాం హుసేన్‌ను ఉరితీశారు.

**ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పంటల వివరాలు 2024-25**
**నీతి ఆయోగ్ నివేదిక**

2024–25 నాటి నీతి ఆయోగ్ నివేదిక మరియు ఆంధ్రప్రదేశ్ సామాజిక–ఆర్థిక సర్వే ప్రకారం, రాష్ట్రంలో వివిధ పంటల వృద్ధి రేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యంగా ఉద్యానవన పంటలు ఆహారేతర పంటల (Non-food crops) పై దృష్టి సారించడం వల్ల వృద్ధి రేట్లలో మార్పులు కనిపిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ పంటల వారీగా వృద్ధి రేట్లు (2024–25 అంచనా)

**పంటల విభాగం** — **వృద్ధి రేటు (అంచనా)**

ఆహార ధాన్యాలు (వరి, జొన్నలు, మొలకలు) 3.5% - 4%
(డెల్టా ప్రాంతంలో నీటి లభ్యత పెరగడం వల్ల స్థిరమైన వృద్ధి కనిపిస్తోంది.)

పప్పుధాన్యాలు (మినుములు,పెసలు) 5.2%
(అంతర పంటలుగా పప్పు ధాన్యాలసాగును ప్రోత్సహించడం వల్ల వృద్ధి పెరిగింది.)

నూనెగింజలు (వేరుశనగ, పొద్దుతిరుగుడు) 6.1%
(రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ సాగు విస్తీర్ణం పెరగడం ప్రధాన కారణం.)

ఉద్యానవన పంటలు (పండ్లు,కూరగాయలు) 12.4%
(దేశంలోనే అత్యధిక వృద్ధి రేటు నమోదు చేస్తున్న రంగం; ఎగుమతులకు ప్రాధాన్యత.)

ఆయిల్ పామ్ 15.8% (రాష్ట్రం ఈ పంట సాగులో దేశంలోనే అగ్రగామిగా కొనసాగుతోంది.)

మిరప మరియు ఇతర మసాలా దినుసులు 8.5%
(గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో నాణ్యమైన మిరప ఉత్పత్తి పెరగడం వల్ల వృద్ధి అధికం.)

పత్తి (Cotton) 4.8% (మెరుగైన విత్తన రకాలు మరియు మార్కెట్ ధరల వల్ల సాగు స్థిరంగా ఉంది.)

పంట మార్పిడి (Crop Diversification): ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వరి సాగు కంటే ఎక్కువ ఆదాయం ఇచ్చే ఉద్యానవన పంటల వైపు రైతులను మళ్లించడం వల్ల ఆ విభాగంలో వృద్ధి రేటు 12% దాటింది.

ఆక్వాకల్చర్ ప్రభావం : పంటల వృద్ధి కంటే మత్స్య రంగం (ఆక్వాకల్చర్) 15%–18% వృద్ధిని నమోదు చేస్తూ రాష్ట్ర ఆదాయానికి ప్రధాన వనరుగా మారింది.

ప్రకృతి వ్యవసాయం : సేంద్రీయ పద్ధతుల్లో పండించే పంటలకు మార్కెట్లో గిరాకీ పెరగడం వల్ల, ఈ పంటల ఉత్పత్తి విలువ (Value) పరంగా వృద్ధి ఎక్కువగా ఉంది



**అనంతారపు కృష్ణయ్య,**
**డైరెక్టర్ , శ్రీ సాయి కోచింగ్ సెంటర్,**
**కోదాడ, 99487 50605**

APPSC,TGPSC UPSC CIVIL SERVICES EXAMS SPECIAL

# మహిళలపై హింస (Violence aganist Women)

**తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం ఇతరులపై సాధించే దౌర్జన్యం లేదా అణిచివేతను "హింస" అంటారు. భారతీయ సమాజం మొదటినుండి పితృస్వామ్యవ్యవస్థను కల్గియుండటవల్ల స్త్రీ రెండవతరగతి వర్గంగా జీవించాల్సి రావడమే కాకుండా పురుషాధిక్యత వల్ల వేధింపులు, దౌర్జన్యాలు, అణిచివేత, దోపిడీకి గురి కావడం జరిగింది. మన సమాజ నిర్మాణంలో ఉన్న సంస్థాగత ఆచారాలు, ప్రమాణాలు ఒకరకంగా మహిళలపై హింస పెరగడానికి ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో కారణమయ్యాయని చెప్పవచ్చు.**

"దోమినాయు అను సామాజిక శాస్త్రవేత్త ఒకవ్యక్తి యొక్క చర్యలు ఇతరుల స్వేచ్ఛను హరించేవిధంగా ఉంటే దానిని హింసగా పేర్కొన్నాడు.

"కెంపీ"అను శాస్త్రవేత్త భౌతికదాడుల ద్వారా గాయపర్చడాన్ని "హింస" అనిపేర్కొన్నాడు.

మనదేశంలో పోలీస్ రీసెర్చ్ బ్యూరో, "ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం అత్యాచారం, అపహరణ, వరకట్నపు చావులు, శారీరక, మానసికవేధింపులు శతృభావనతో పీడించుట, అసభ్యకరమైన ప్రవర్తన వంటి అంశాలను మహిళలపై హింసగా గుర్తించగా స్థానిక మరియు ప్రత్యేక చట్టాలు సతీసహగమనం, వరకట్నం వేధింపులు, మహిళల అక్రమరవాణా, మహిళలను అసభ్యకరమైన పరిస్థితులలో ఉంచడం వంటి అంశాలను మహిళలపై హింసగా గుర్తించడం జరిగింది.

మహిళలపై జరిగే హింస యొక్క స్వభావాన్ని బట్టి

1. నేరపూరితహింస
2. గృహహింస
3. సాంఘీక హింసలుగా వర్గీకరించడం జరిగింది.


ఇందులో మహిళలని హత్యచేయడం, హత్యాచారానికి పాల్పడటం, అపహరించడాన్ని నేరపూరిత హింసలుగాను, వరకట్నపు చావులు, భార్యను కొట్టడం, లైంగిక వేధింపులు, వితంతువులు, అనాధబాలికలు, మహిళల పట్ల నిరాదరణ వంటి వాటిని గృహహింసగాను. ఆడశిశువు జన్మింస్తుందని తెలిసినపుడు గర్భస్రావనికై వేధించడం. అదనపు కట్నంకోసం హింసించడం, స్త్రీలకు ఆస్థిహక్కును అంగీకరించకపోవడం, మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని సాంఘీకహింసగా పరిగణించడం జరుగుతుంది.

మనదేశంలో కేంద్ర హెూంశాఖ, పోలీస్ రీసెర్చ్ బ్యూరో, నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో, నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సోషల్డిఫెన్స్ అనుసంస్థలు మహిళలపై జరుగుతున్న హింసకు సంబంధించి నిఘా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి తగినచర్యలు తీసుకుంటున్నప్పటికీ మహిళలపై హింస మాత్రం ఆశించినమేరకు తగ్గలేదనే చెప్పవచ్చు. మనదేశంలో ఈసమస్యకు సంబంధించి ప్రాంతీయ పంమైనభేదం కూడా కనబడుతుంది. అనగా దక్షణ భారతంతో పోలిస్తే ఉత్తర భారతంలో ఈసమస్య యొక్క తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి.

గణాంకాల పరంగా పరిశీలిస్తే పశ్చిమ దేశాలతో పోలిస్తే మన దేశంలో అత్యాచారాల సంఖ్య తక్కువే అని చెప్పవచ్చు. ఉదాహరణకు పశ్చిమ దేశాలైన అమెరికాలో అత్యాచార సంఘటనలకు సంబంధించి వార్షిక రేటు ప్రతి లక్ష మంది జనాభాలో 26, కెనడాలో 8, బ్రిటన్లో 5 కాగా మనదేశంలో 0.5 మాత్రమే ఉన్నప్పటికీ దీని తీవ్రత మాత్రం ప్రమాదకరంగానే ఉంది. మనదేశంలో అత్యాచారానికిగురౌతున్న మహిళలలో 64 శాతం పైబడి 16-30 సంవత్సరాల మధ్య వయస్సు, 20 శాతం 10-16 సంవత్సరాల మధ్య వయస్కులు కాగా 13 శాతం 30 సంవత్సరాల వయస్సుపైబడినవారు, 3 శాతం 10 సంవత్సరాలలోపు బాలికలున్నారు. అత్యాచారానికి గురౌతున్న వారిలో కేవలం పేద మహిళలే కాకుండా, మధ్యతరగతి, ఉన్నత తరగతి వర్గం ఉద్యోగినిలు, రోజు కూలీలు చివరికి అంగవికలురు కూడా ఉండటం దురదృష్టకరం.

మహిళలను బలవంతంగా అపహరించి వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఈమధ్య కాలంలో క్రమంగా పెరుగుపోతున్నది. మనదేశంలో సగటున రోజుకు 33 మంది బాలికలు లేదా మహిళలు అపహరణకు గురౌతున్నారు. అంతే కాకుండా మొత్తం అపహరణకు గురౌతున్న వారిలో 87 శాతం బాలికలు లేదామహిళలే ఉండడం అపహరణకు కారకులైన వారిలో 96 శాతం పురుషులే ఉండడాన్ని 'అహుజా' అనే సామాజిక శాస్త్రవేత్త 1993లో తన 'భారతదేశంలోనేరాలు' అనుగ్రంథంలో పేర్కొన్నాడు. అహుజా పరిశోధనలలో వివాహిత మహిళలకంటే అవివాహిత మహిళలే ఎక్కువగా (80శాతం) అపహరణకు గురౌతున్నారని అందులోను 80 శాతం కారణాలు లైంగికచర్యలే అని వెల్లడయ్యింది.

మహిళలు వివిధ కారణాలవల్ల పురుషులకంటే ఎక్కువగా హత్యలకు గురౌతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. వీటిలో 90శాతం వరకు కుటుంబ సభ్యులవల్లే జరగడం విచారించదగ్గ విషయం. అదే విధంగా హత్యకు గురౌతున్న వారిలో 80శాతం మంది మహిళలు 25-40 సంవత్సరాల మధ్య వయస్కులే కావడం వీరిలో దాదాపు సగం మంది సంతానంకల్గి ఉండడం వల్ల వారి పిల్లలు అనాధలవుతున్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలలోనే ఎక్కువగా ఈరకమైన హత్యలు జరగడం విచారకరం.




అనాదిగా మనదేశంలో వరకట్న సమస్య ఒక ప్రధానమైన సామాజిక దురాచారంగా కొనసాగుతూ వస్తున్నది. దేశం శాస్త్రసాంకేతిక రంగాలలో ఎంతో పురోగతి సాధించినప్పటికీ ఈదురాచారానికి సంబంధించి ప్రజల మనస్తత్వంలో మార్పు తీసుకు రాలేకపోయింది. ఈసమస్య యొక్క పర్యవసనాలు ప్రమాదకరంగా ఉన్నందున ప్రభుత్వం 1961లో వరకట్న నిషేధచట్టాన్ని తీసుకు రావడం జరిగింది. ఈచట్టం యొక్క అమలు సమర్థవంతంగా లేకపోవడం వల్లనే నేటికికూడా సగటున ప్రతి సంవత్సరం 5000 వరకు వరకట్న చావులు జరుగుతుండటం విస్మయాన్ని కలిగించే విషయమే. ఇందులోనూ మధ్యతరగతి మహిళలే ఎక్కువగా ఉండడం అదవిధంగా 70శాతం వరకు వరకట్నపు చావులుకేవలం 20-25 సంవత్సరాల మధ్య వయసులలోనే ఉండడాన్ని 'అహుజా' తన పరిశోధనలో పేర్కొన్నాడు. గ్రామీణ పేద వర్గాలలో భార్యాభర్తలమధ్య వయస్సు పరంగా అంతరం ఎక్కువగా ఉండటం, మధ్యపాన వ్యసనానికి అలవాటు పడటం, కుటుంబ నిర్మాణం వంటి అంశాలు, భర్త భార్యను శారీరకంగా హింసించడానికి ప్రధాన కారణాలవుతున్నాయి. అంతేకాకుండా పట్టణ పేద, మధ్యతరగతి వర్గాలలో కూడా ఈసమస్య కొనసాగుతూ ఉండడం దురదృష్టకరం.

మన సమాజంలో వితంతువులకు సామాజిక, ఆర్థిక భద్రత కరువైనందున వీరిపై హింస అనేక రకాలుగా జరుగుతున్నది. ముఖ్యంగా లైంగికపరమైన వేధింపులు, కుటుంబ నిరాదరణ, ఆర్థిక దోపిడి ఎక్కువ అవుతున్నది. నిజానికి వితంతువులపై జరిగే హింసలో కుటుంబ సభ్యుల పాత్ర ఎక్కువగా ఉండటం విచారించదగ్గ విషయం. మనదేశంలోని మహిళలు, వివాహము ముందు, వివాహం అనంతరం గృహహింసను దాదాపు సమానంగానే ఎదుర్కొంటున్నట్లు సమాజ శాస్త్రవేత్త డా.రేవతి తన పరిశోధనలో పేర్కొన్నారు. ఆడశిశువు భ్రూణ హత్యలు, శిశుహత్యలు మహిళలపట్ల అసభ్యకరమైన ప్రవర్తన, బాలకార్మిక వ్యవస్థ, విద్య ఆరోగ్యం వంటి మౌలిక అవసరాల పరంగా స్త్రీలు వివక్షతను తత్పలితంగా గృహహింసను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం 1994లో గర్భస్త దశలో లింగనిర్ధారణ నిషేదచట్టాన్ని తెచ్చినప్పటికీ భ్రూణ హత్యలసంఖ్య మాత్రం పెరుగుతూనే పోవడం, స్త్రీశిశుహత్యల తీవ్రత అధికమవడం వల్ల స్త్రీపురుష నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నది. వివాహానంతరం మహిళలు లైంగిక పరమైన వేధింపులు, శారీరకహింస, అదనపు కట్నం కోసం డిమాండ్, భార్యపట్ల కఠినంగా వ్యవహరించడం, బలవంతంగా అవమానకరమైనపనులు చేయించడం వంటిచర్యలవల్ల ఈనాటికి కూడా మహిళలు గృహహింసను అనుభవిస్తూనే ఉండడంవిచారకరం.

**గృహహింస సిద్ధాంతాలు:**

- అంతస్థుఅసమానతసిద్ధాంతం,
- సామాజికనియంత్రణసిద్ధాంతం,
- ప్రత్యేకపరస్పరప్రతిచర్యసిద్ధాంతం,
- హింసయొక్కఉపసంస్కృతిసిద్ధాంతం,
- పితృస్వామ్యప్రాతిపదికసిద్ధాంతం,
- పరాధీనతసిద్ధాంతం.

**గృహహింసకు గల కారణాలు:**

హిందూ, పితృస్వామ్య, పురుషాధిక్య సమాజంలో విభిన్న సామాజిక, సాంస్కృతిక అంశాలు మహిళలు గృహహింసను ఎదుర్కోవడానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కారణమవుతున్నాయి.

1. మహిళలపట్ల వివక్షత,
2. భార్యాభర్తల మధ్య వయసు పరమైన అంతరం ఎక్కువగా ఉండటం,
3. లైంగికపరమైనసమస్యలు,
4. హింస ఉన్న కుటుంబంలో పెరగడం (పురుషులు),
5. మధ్యపానవ్యసనం,
6. వృత్తిపరమైనఅసంతృప్తి,
7. నిరుద్యోగం,
8. తక్కువఆదాయం

**అంతర్జాతీయస్థాయిలో పరిష్కారమార్గాలు**

1. ఐక్యరాజ్యసమితిసార్వజనీన మానవహక్కుల ప్రకటన - 1948
2. మహిళలపై అన్నిరకాల వివక్షతొలగింపుకై ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సమావేశం -1989, ఈసమావేశంలో
   1)మహిళలపై హింసను ప్రదానమైన మానవహక్కుల సమస్యగా తీర్మానించారు.
   2)సమాజంలో హింసకు మహిళలే మొదటిలక్ష్యంగా ఉన్నట్లు భావించి దీనిపరిష్కారానికి అనేక మార్గనిర్దేశకాలను రూపొందించడం జరిగింది.
   3) బాలికల, మహిళల మానవహక్కులు మరియు వారి మౌలికస్వేచ్ఛకు విఘాతం కల్గించే అంశాలపై దృష్టి సారించడం.
3. మహిళలపై అంతర్జాతీయ సమావేశం (బీజింగ్ - 1995) దీనిలో మహిళలు, బాలికలపై అన్ని రకాల హింసలను నిర్మూలించడం వంటి తీర్మానాలను రూపొందించారు.

గృహహింస చట్టం 2005 రావడానికి ముందు మహిళల రక్షణకోసం ఇండియన్ పీనల్ కోడ్‌లోని అనేక సెక్షన్లను ఉపయోగించడం జరిగింది. మహిళల పట్ల కూరత్వం, వరకట్న చావులను అరికట్టడానికి గాను ఐపీసి సెక్షన్ 304(బి) (ప్రస్తుతంBNS 80) ప్రవేశపెట్టడం జరిగింది. ఈసెక్షన్ ప్రకారం వివాహం జరిగిన 7 సంవత్సరాల లోపు శారీరకగాయాలతో లేదా సజీవ దహనం చేసుకుంటే మహిళభర్త (లేదా) అతని బంధువుల వరకట్నం లేదా ఇతర అంశాలకై ఆమెను హింసించి ఆత్మహత్య చేసుకొనేందుకు ప్రేరేపించినట్లు లేదా హత్య చేసినట్లు భావించి నిందితులను శిక్షంచడం జరుగుతుంది. అదేవిధంగా సెక్షన్ 498(ఎ) (ప్రస్తుతం BNS 85) ప్రకారం భర్త లేదా అతని బంధువులు మహిళపట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, హింసించి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లైతే నిందితులను శిక్షంచడం జరుగుతుంది.

1992లో ముంబాయికి చెందిన న్యాయవాదులు నిర్వహిస్తున్న ప్రభుత్వేతర సంస్థ దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న గృహహింసపై నివేదికను తయారు చేసి, జాతీయ మహిళాసంఘం మరియు అనేక స్వచ్ఛంధ సంస్థలకు పంపిచడం జరిగింది. జాతీయ మహిళ కమీషన్ 1994లో ఈనివేదికను స్థానిక పరిస్థితులు మరియు ఐరాస యొక్కమార్గ నిర్దేశకాలను పరిగణలోకి తీసుకొని గృహహింసకు సంబంధించి ఒక సివిల్ బిల్లును రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. 2005 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు బి.పి.అచలానంద్, వి.ఎస్అప్పిరెడ్డి కేసులో గృహహింసకు సంబంధించి చారిత్రాత్మకమైన తీర్పును ఇవ్వడం జరిగింది. ఫలితంగా కేంద్రప్రభుత్వం గృహహింసకు సంబంధించి 2005 సెప్టెంబర్లో గృహహింస నుండి మహిళా రక్షణచట్టం 2005లో ప్రవేశపెట్టడం జరిగింది.

( మిగతా వచ్చేవారం....)



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**శాండిల్‌వుడ్ లియోపాడ్**

- కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లాలో జనవరి 2026లో అత్యంత అరుదైన శాండిల్‌వుడ్ లియోపాడ్ కనిపించింది. ఈ చిరుతపులి చర్మం సాధారణ రంగులో కాకుండా చందనం రంగును పోలి ఉండే లేత ఎరుపు-గులాబీ రంగులో ఉంటుంది. అంతర్జాతీయంగా దీనిని స్ట్రాబెర్రీ లియోపాడ్ అని పిలుస్తారు. కర్ణాటకకు గంధపు చెక్కతో ఉన్న సాంస్కృతిక అనుబంధం కారణంగా దీనిని శాండిల్‌వుడ్ లియోపాడ్ అని పేరు పెట్టారు.

**బియ్యం ఉత్పత్తిలో భారతదేశం అగ్రస్థానం**

- ప్రపంచంలో బియ్యం ఉత్పత్తిలో చైనాను వెనక్కి నెట్టి భారతదేశం అగ్రస్థానం నిలిచింది.
- ఇండియా మొత్తం బియ్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో 150.18 మిలియన్ టన్నులకు చేరుకున్నది.
- లక్నోలోని కుక్రైల్ అటవీ ప్రాంతంలో భారతదేశంలో మొట్టమొదటి అర్బన్ నైట్ సఫారీని ఏర్పాటు చేస్తున్నారు.

**అంగారకుడుపైన వింతైన గుహలు**


- 2026 జనవరి 2న చైనా శాస్త్రవేత్తలు అంగారకుడుపైన హిబ్రుస్ వాలీస్ ప్రాంతంలో ఎనిమిది వింతైన గుహలను గుర్తించారు. ఇవి అగ్నిపర్వత ప్రక్రియ వల్ల కాకుండా నీటిద్వారా జరిగిన రసాయనిక క్రమక్షయం వల్ల ఏర్పడ్డాయని వారు భావిస్తున్నారు.

**నమూనా ప్రశ్నలు**

**1. ఇటీవల కాలంలో (2025 డిసెంబరు) గుజరాత్ రాష్ట్రంలో పులి ఏ పార్కులో దర్శనం ఇచ్చింది?**
1. గిర్ నేషనల్ పార్కు
2. రతన్ మహల్ అభయారణ్యం
3. వాంతారా అభయారణ్యం
4. ముకుంద టైగర్ రిజర్వ్

**2. ముకుందర టైగర్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. రాజస్థాన్ 2. మధ్యప్రదేశ్
3. గుజరాత్ 4. హర్యాణా

**3. ముకుందర టైగర్ రిజర్వు గుండా ఏ నది ప్రవహిస్తుంది?**
1. నర్మద 2. తపతి
3. చంబల్ 4. దామోదర్



**4. మూడు బిగ్ కాట్ లు (టైగర్, లయన్స్, చితాలు) ఉన్న రాష్ట్రం ఏది?**
1. రాజస్థాన్ 2. మధ్యప్రదేశ్
3. మహారాష్ట్ర 4. గుజరాత్

**5. కాకోయ్ రిజర్వ్ ఫారెస్ట్ ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. అరుణాచల్ ప్రదేశ్ 2. అసోం
3. మిజోరాం 4. మేఘాలయ

**6. ఇటీవల కాలంలో కాకోయ్ రిజర్వ్ ఫారెస్ట్‌లో తొలిసారిగా కనిపించిన జంతువు ఏది?**
1. క్లౌడెడ్ చిరుతపులి 2. ఆఫ్రికన్ చీతా
3. ఆసియా సింహం 4.అడవి చిరుతపులి

**7. క్రింది వానిలో వెదురు ఆధారంగా తయారుచేసిన విమానాశ్రయం ఏది?**
1. ఇందిరాగాంధీ విమానాశ్రయం
2. రాజీవ్‌గాంధీ విమానాశ్రయం
3. లోక్ ప్రియ గోపినాథ్ బిర్డోలి విమానాశ్రయం
4. కెంపెగౌడ్ విమానాశ్రయం

**8. క్రిందివానిలో ఏ జాతీయ రహదారులను ఆసియా రహదారులుగా పిలుస్తున్నారు?**
ఎ. ఎన్‌హెచ్ 63
బి. ఎన్‌హెచ్ 7
సి. ఎన్‌హెచ్ 16
డి. ఎన్‌హెచ్ 44
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ మరియు సి
4. సి మరియు డి

**9. ఇటీవల వార్తల్లోకి వచ్చిన కాపుచిన్ కోతులు బన్నేరుఘట్ట బయోలాజికల్ పార్క్ ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. కేరళ 2. కర్ణాటక
3. తమిళనాడు 4. గోవా

**10. ఇటీవల ప్రతిపాదించిన దగదర్తి ఎయిర్‌పోర్ట్ ఏ జిల్లాలో ఉన్నది?**
1. నెల్లూరు 2. కడప
3. చిత్తూరు 4. అన్నమయ్య

**11. 2026 జనవరి 2న చైనా శాస్త్రవేత్తలు ఏ గ్రహంపైన హిబ్రుస్ వాలీస్ ప్రాంతంలో ఎనిమిది వింతైన గుహలను గుర్తించారు?**
1. బుధుడు 2. గురుడు
3. అంగారకుడు 4. శని

**12. జనవరి 2026న అత్యంత అరుదైన శాండిల్‌వుడ్ లియోపాడ్ ఏ రాష్ట్రంలో కనిపించింది?**
1. రాజస్థాన్ 2. మధ్యప్రదేశ్
3. హర్యానా 4. కర్ణాటక

**13. ఇటీవల కాలంలో ప్రపంచంలో బియ్యం ఉత్పత్తిలో ప్రథమస్థానంలో ఉన్న దేశాన్ని గుర్తించండి?**
1. ఇండియా 2. చైనా
3. వియత్నాం 4. యు.ఎస్.ఏ.

**14. దక్షిణ ధృవానికి చేరుకున్న అతి పిన్న వయస్కురాలు**
1. కార్తికేయన్ 2. కామ్యా కార్తికేయ
3. మాలావత్ పూర్ణ 4. స్వాతి కార్తికేయ

**15. భారతదేశంలో మొట్టమొదటి అర్బన్ నైట్ సఫారీని ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు.**
1. లక్నోలోని కుక్రైల్ అటవీ ప్రాంతం
2. గుజరాత్ లోని గిర్ నేషనల్ పార్కు
3. అసోం లోని కాకోయ్ రిజర్వ్ ఫారెస్ట్
4. అసోం లోని కుక్రైల్ అటవీ ప్రాంతం

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4, 5)2, 6)1, 7)3, 8)4, 9)3, 10)1, 11)2, 12)4, 13)1, 14)2, 15)1



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622


# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

**Basic formulas of Calendar**

Here are some of the important formulas for solving calendar problems

- Total Days in a Year---- Non-leap year: 365 days, Leap year: 366 days
- Total Weeks in a Year-----52 weeks (non-leap year) or 52 weeks + 1 day (leap year)
- Total Days in a Month--- Varies from 28 to 31 days depending on the month
- Number of Leap Years----(Year / 4) - (Year / 100) + (Year / 400)
- Day of the Week--- Various algorithms like Zeller's Congruence, Doomsday Algorithm, etc., can be used to determine the day of the week for a given date.
- Number of Days between Two Dates---- Count the number of days in each year, month, and remaining days to calculate the total duration between two dates.
- Finding the Day on a Given Date---- Use the formula: Day = (Reference Day + Number of Days) % 7, where Reference Day is the known day and Number of Days is the duration to be added.
- The concept of odd days is very important in determining the days of the week. Let us look at how many odd days there will be in a century - i.e. 100 years.----- There will be 24 leap



years and 76 non-leap years. As studied earlier each leap year and 2 odd days and each non-leap year has 1 odd day. Therefore, there will be 24 × 2 + 76 × 1 = 124 total odd days. Since 7 odd days make a week, to find out the net odd days, divide 124 by 7. The remainder is 5 - this is the number of odd days in a century.

- 100 years---5 odd days
- 200 years---5 x 2 = 10 - 7 (one week) 3 odd days.
- 300 years---5 x 3 = 15 - 14 (two weeks) 1 odd day.
- 400 years----{5 x 4 + 1 (leap century)} - 21} (three weeks) 0 odd days.
- Month of January---31 - 28 = 3 odd days
- Month of February---28 - 28 = 0 odd day in a normal year and 1 odd day in a leap year and so on for all the other months.

**Typesof Calendar Reasoning Questions**

As now we know what consists of a Calendars reasoning section. Let us see the various types of Calendars reasoning questions below.

**Counting Odd Days**

- These types of calendar reasoning questions are often asked where candidates are asked to find the number of days, weeks, months etc. Odd days means those extra days which cannot make a complete week. To find the odd day candidates need to divide that particular number by 7 until a remainder is obtained which is less than 7.

Example: How many odd days in 1000 years?

Solution: In 1000 years = 1000 - 800 = 200 (candidates need to subtract the given year with the nearest century year)

As we know that, in 100 years there are 5 odd days so for 200 years there will be 10 odd days.

**With Reference Date**

- In these types of calendar reasoning questions, candidates will be given a day on a particular date and based on that they need to find the day on a given date. Let us understand it by an example below.

Example: If today is Monday, what day will be 128 days after today?

Solution: 128 days consists of 126 days (18 weeks) + 2 days. Therefore, 2 odd days are there and after Monday is Wednesday.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 5 - జనవరి 11**

- గ్రీన్‌లాండ్‌ను ఆక్రమించుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తే అది నాటో సైనిక కూటమి అంతమేనని డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడెరిక్సెన్ హెచ్చరించారు.
- రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ తదితర దేశాలపై ఏకపక్షంగా 500 శాతం సుంకాలు విధించేందుకు వీలు కల్పించే బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు తెలిపారు. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ఉక్రెయిన్తో యుద్ధ విరమణ దిశగా ఒత్తిడి చేయడం లక్ష్యంగా రిపబ్లికన్ పార్టీ సెనేటర్ లిండ్సే గ్రాహమ్, ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంథల్ కలిసి ఈ బిల్లును రూపొందించారు.
- బ్రిటిష్ ఎంపీ బాబ్ బ్లాక్మాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను జమ్మూకశ్మీర్‌లో కలపాలని అన్నారు.
- అమెరికా అరెస్ట్ చేసిన వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో (63)ను న్యూయార్క్లోని డిటెన్షన్ సెంటరుకు తరలించారు.
- బంగ్లాదేశ్‌లో హిందువుల ఇళ్లకు నిప్పు పెట్టడం, దాడి చేయడం, మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ దాడులను బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా అనాగరికమైన, సిగ్గు చేటు చర్యగా అభివర్ణించారు.
- జైషే సంస్థలో వేల సంఖ్యలో సూసైడ్ బాంబర్లు ఉన్నారని, వాళ్లు ఇండియాపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మసూద్ అజార్ చెప్పాడు.
- దేశవ్యాప్తంగా సామూహిక తిరుగుబాటు చేయాలని ఇరాన్ ప్రవాస యువరాజు రెజా పహ్లవీ ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు.
- అమెరికా ప్రభుత్వానికి లొంగిపోయేది లేదని, ఆ దేశంతో తాము కలవబోమని గ్రీన్ ల్యాండ్ పార్లమెంట్ తీర్మానం చేసింది.
- సైనిక బలంతోనైనా సరే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.
- మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ప్రజాస్వామ్యం, మానవ హక్కులకు సంబంధించి అమెరికా చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని, ఇంధన దురాశే అన్నిటికీ మూలమని వెనెజువెలా అధ్యక్షురాలు అన్నారు.

## రాష్ట్రీయం

**జనవరి 5 - జనవరి 11**

- ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కల్యాణ్ కు జపాన్ సంప్రదాయ యుద్ధ కళల్లో అత్యంత గౌరవనీయులైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కర్ని కై' నుంచి ఫిఫ్త్ డాన్ పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సైన్సె' లోని 'టకెడా షింగెన్ క్లాన్ల'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా పవన్ రికార్డు సృష్టించారు.
- తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కేంద్రంగా జరుగుతున్న పక్షుల పండుగ(ఫ్లెమింగో ఫెస్టివల్)కు సందర్శకుల ఆదరణ లభించింది.
- తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతి పెద్ద వనదేవతల జాతర సమ్మక్క, సారలమ్మ జాతరలో వనదేవతలను దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచీ లక్షల మంది భక్తజనం తరలివస్తున్నారు.
- మేడారం మహా జాతర ప్రదేశంలో గిరిజన యోధులైన కొమురంభీం, బిర్సాముండా విగ్రహాలను ఏర్పాటుచేయనున్నారు.
- మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## జాతీయం

**జనవరి 5 - జనవరి 11**

- ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త, పశ్చిమ కనుమల పరిరక్షణ యోధుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత మాధవ్ గాడ్గిల్ కన్నుమూశారు.
- 2023 సంవత్సరంలో దేశంలో సుమారు 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు అయినట్లు ఓ నివేదికలో వెల్లడైంది. దీంట్లో 7850 మరణించినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో టైఫాయిడ్ జ్వరం కేసులు అధికంగా ఉన్నాయి. ఆ రాష్ట్రాల్లో సుమారు 30 శాతం కేసులు నమోదు అయినట్లు నివేదిక తెలిసింది. ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ఈస్ట్ ఏషియాలో ఆ రిపోర్టును ప్రచురించారు
- జనాభా లెక్కలు, 2027 తొలి దశ ( హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ) ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరుగుతుంది.
- మధురైలోని తిరుపరంకుంద్రం కొండపై ఉన్న రాతి స్తంభంపై దీపం వెలిగించురోవటానికి కోర్టు అనుమతించింది. దీంతో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది.
- మాజీ కేంద్ర మంత్రి, భారత ఒలింపిక్ సంఘం మాజీ అధ్యక్షుడు సురేశ్ కల్మాడీ కన్నుమూశారు.













- సముద్రంలో కాలుష్య నియంత్రణ కోసం పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో భారత్ తయారుచేసిన తొలి నౌక 'సముద్ర ప్రతాప్ జలప్రవేశం చేసింది.
- వరి ధాన్యం ఉత్పత్తిలో భారత్ రికార్డు సృష్టించింది. ఇప్పటిదాకా అగ్రస్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద వరి ధాన్యం ఉత్పత్తిదారుగా నిలిచింది.
- స్మార్ట్ ఫోన్ తయారీదారులు ఇకపై సోర్స్కోడ్ను ప్రభుత్వంతో పంచుకోవాలని కేంద్రం కొత్త నిబంధన విధించింది
- గుజరాత్ లోని సోమ్నాథ్ లో ప్రధాని నరేంద్రమోదీ 'శౌర్య యాత్రకు హాసరయ్యారు.
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28న ప్రారంభం కానున్నాయి. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారు.
- గత ఏడాది మహిళలు మెచ్చిన దేశంలోని నగరాల్లో బెంగళూరు బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, పూణే, హైదరాబాద్, ముంబై తర్వాత స్థానాల్లో ఉన్నాయి.
- బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడుల్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దాడుల్ని ఆపాలని బంగ్లా ప్రభుత్వానికి సూచించింది.
- గోడకు ఒక వైపు నుంచి అవతలివైపుగల వ్యక్తుల కదలికలను గుర్తించగలిగే టెక్నాలజీని కార్నెగీ మెలన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అభివృద్ధి చేశారు
- మహిళల ప్రీమియర్ లీగ్లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ నందని శర్మ హ్యాట్రిక్ నమోదు చేసింది.
- విరాట్ కోహ్లీ క్రికెట్‌లో 28వేల పరుగులు సాధించాడు. అతడికంటే ముందు భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర (శ్రీలంక) మాత్రమే 28వేల పరుగులు పూర్తి చేసుకున్నారు.
- భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా దూసుకెళ్తోందని, దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
- రోడ్డు ప్రమాదాల నివారణకు వెహికిల్ టు వెహికిల్ (వీ2వీ) సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయనున్నట్టు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు.
- భద్రతా కారణాల దృష్ట్యా భారత్‌కు వీసా సేవలను రద్దు చేస్తున్నట్టు బంగ్లాదేశ్ ప్రకటించింది.

# విద్య, ఉద్యోగ సమాచారం

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2025 నోటిఫికేషన్**

ఆంధ్రప్రదేశ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లుగా ఉద్యోగాలు పొందడానికి అర్హత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్హత పరీక్ష (ఏపీ సెట్) 2025 నోటిఫికేషన్‌ను ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) విడుదల చేసింది. మొత్తం 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. అర్హత, ఆసక్తి కలవారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏపీ సెట్ 2025 పరీక్షకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థులకు ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

జనరల్ పేపర్ ఆన్ టీచింగ్ అండ్ రిసెర్చ్ ఆప్టిట్యూడ్ (పేపర్-1) పరీక్ష అందరికీ కామన్‌గా ఉంటుంది. పేపర్ 2 పరీక్ష.. ఆంత్రోపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్- అట్మాస్ఫియరిక్- ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, హిందీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్ సబ్జెక్టుల్లో జరుగుతుంది.

మార్చి 28, 29 తేదీల్లో రాత పరీక్ష

అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 9, 2026వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష మార్చి 28, 29 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తారు. కనీస అర్హత మార్కులు సాధించిన వారికి సెట్ లైఫ్‌టైమ్ వ్యాలిడిటీ ఉంటుంది.

రిజిస్ట్రేషన్ ఫీజు

దరఖాస్తు సమయంలో పరీక్ష రిజిస్ట్రేషన్ ఫీజు కింద





జనరల్ అభ్యర్థులు రూ.1600, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.1300, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.900 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. వివరాలకు https://www.apset.net.in/ వెబ్‌సైట్ చూడండి.

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌లో ఉద్యోగాలు..**

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిఫిక్ అసిస్టెంట్, స్టైపెండరీ ట్రైనీ, అసిస్టెంట్ గ్రేడ్-1 తదితర ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 114 పోస్టులను భర్తీ చేయనుంది. ఈ పోస్టులన్నీ మెకానికల్, ఇనుస్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, హెల్త్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, ప్లాంట్ ఆపరేటర్, మెషినిస్ట్, ఫిట్టర్, టర్నర్, ఇనుస్ట్రుమెంట్ మెకానిక్‌ల్లో ఖాళీగా ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 15, 2026వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా సంబంధిత పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఫిబ్రవరి 4, 2026వ తేదీ నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 4, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.150 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ కేటగిరీ అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు సైంటిఫిక్ అసిస్టెంట్ ఉద్యోగాలకు రూ.55,932, టెక్నీషియన్ ఉద్యోగాలకు రూ.34,286, ఎక్స్-రే టెక్నీషియన్ ఉద్యోగాలకు రూ.40,290, అసిస్టెంట్ గ్రేడ్-1 ఉద్యోగాలకు రూ.40,290 చొప్పున జీతంగా చెల్లిస్తారు.

**ఏపీ టెట్ ఫలితాలు**

ఆంధ్రప్రదేశ్ టెట్ 2025 ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ వెల్లడించింది. టెట్ పరీక్షలు డిసెంబర్ 10 నుంచి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించగా మొత్తం 2,71,692 దరఖాస్తు చేసుకోగా దాదాపు 2.4లక్షల మంది మంది హాజరయ్యారు. 97,560 మంది ఉత్తీర్ణత సాధించారు. టెట్ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ యూజర్ నేమ్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి టెట్ మార్కులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెట్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌తోపాటు 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

**అసిస్టెంట్ లోకో పైలట్ రాత పరిక్షలు**

భారత రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ రైల్వే రీజియన్లలో అసిస్టెంట్ లోకో పైలట్ (ALP) పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరక్షల తేదీలను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. మొత్తం 9,970 ఏఎల్‌పీ పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనుంది. ఆర్ఆర్‌బీ తాజాగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనుంది. ఈ మేరకు ఏఎల్‌పీ సీబీటీ 1 పరీక్షల తేదీలను ఆర్ఆర్‌బీ అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసింది.

పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ఎగ్జాం సిటీ, తేదీ వివరాలను తెలిపే ఎగ్జాం సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లను పరీక్షకు 10 రోజుల ముందు వెల్లడించనుంది. అడ్మిట్ కార్డులను పరీక్ష తేదీకి 4 రోజుల ముందు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.